విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 02 అక్టోబరు 2024 8 పేజీలు

విశాఖ ఉక్కును కాపాడుకుంటాం

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు భీమారావు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు గోపాలన్

విశాలాంధ్ర -భీమవరం: విశాఖ ఉక్కు కోసం మరో పోరాటం తప్పదని ఏఐటీయూసీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, సిఐటియు పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు జె.ఎన్.వి.గోపాలన్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మిక, రైతు, వ్యవసాయ, కార్మిక, విద్యార్థి యువజన, మహిళా సంఘాల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా విశాఖ ఉక్కును ప్రయివేటీకరించొద్దని భీమవరంలో జెఏసి నాయకులు మంగళవారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతున్నాయని దుయ్యబట్టారు. మంగళవారం ప్రకాశం చౌక్‌లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కును ప్రైవేటీకరించవద్దు అంటూ నిరసన దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోనాల భీమారావు, జెఎన్వీ గోపాలన్, దండు శ్రీనివాసరాజు మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయబోము అని మీడియాలో ప్రకటిస్తూనే కార్మికులను తొలగించడం, బదిలీ చేయడం చూస్తుంటే చాప కింద నీరులా ప్రైవేటీకరణ ప్రయత్నాలు చేస్తున్నారని అర్థమవుతుందని నాయ కులు ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వానికి సొంత బలం ఉన్నప్పుడే చేయలేని పని నేడు రాష్ట్ర ప్రభుత్వం అండతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యే, ఎంపీలు విశాఖ ఉక్కు, ప్రత్యేక హోదా విషయంలో నోరు మెదపలేకపోవడం దారుణమని నాయకులు మండిపడ్డారు. విశాఖ ఉక్కును, ప్రత్యేక హోదా ను, రైల్వే జోన్, పోలవరం నిర్మాణం ఇలా ఎన్నో విషయాలను పక్కదోవ

▶మిగతా 2లో..

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఉత్సాహంగా స్వచ్ఛత హీ సేవా సైక్లోథాన్ ర్యాలీ
- పాల్గొన్న కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి చంటి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక జ్యూట్ మిల్ సెంటరులోని అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి నిర్వహించిన సైక్లోథాన్ సైకిల్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) పాల్గొన్నారు. తొలుత పరిసరాల పరిశుభ్రం కోసం శ్రమదానం కొరకు కొంత సమయాన్ని కేటాయిస్తామని- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ను సాధించి తద్వారా స్వచ్ఛ భారత్ ను సాధించే లక్ష్యంతో కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ నిర్వహించారు. ర్యాలీని జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి జెండా ఊపి ప్రారంభించగా జ్యూట్ మిల్

▶మిగతా 2లో..

యువత సన్మార్గంలో నడవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: గాంధేయవాదంతో యువత స్ఫూర్తిని పొంది సన్మార్గంలో నడవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం భీమవరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో క్విట్ ఇండియా స్థూపం వద్ద ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా సర్వోదయ మండలి నిర్వహించిన మహాత్మాగాంధీ జయంతి పక్షోత్సవాల శాంతి ర్యాలీలో కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అమరవీరులకు స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గాంధేయ మార్గం అనుసరణీయమని, నేటి యువత గాంధీ ఉద్బోధనలను తెలుసుకొని సన్మార్గంలో నడవాలన్నారు. పిల్లలకు చిన్నతనం నుండే స్వాతంత్ర్య సంగ్రామంలోని ఘట్టాలను కథల రూపంలో తెలియజేస్తూ పోరాట స్ఫూర్తిని నింపాలన్నారు. స్వాతంత్రోద్యమంలో భీమవరంకు ప్రత్యేక స్థానం ఉందని, మహత్ముని ఉద్యమాలకు చేసిన అమరవీరుల త్యాగాలకు రెండో బార్డోలిగా పేరుగాంచిందన్నారు. గాంధేయ వాదులు దంతులూరి నారాయణ రాజు, చింతలపాటి మూర్తిరాజు లాంటి మహనీయుల దాతృత్వ నీడలో అనేక విద్యాసంస్థలు నెలకొల్పారన్నారు .ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమన్నారు. గాంధీ

▶మిగతా 2లో

దృఢమైన ప్రజా సంఘాల నిర్మాణం జరగాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు

విశాలాంధ్ర - ఆలమూరు : విశాలమైన, దృఢమైన ప్రజా సంఘాల నిర్మాణం జరగాలని సీపీఐ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి సత్తిబాబు పిలుపునిచ్చారు. ఆలమూరు మండల శాఖ సీపీఐ సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. రవికుమార్ అధ్యక్షతన పార్టీ సీనియర్ నాయకులు జి.యేసుదాసు నివాసంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్తిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రెండు ప్రజా సంఘాల నిర్మాణం కోసం పనిచేయాలన్నారు. మండల కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ సీపీఐ మండల శాఖలో 40 మంది సభ్యులు ఉన్నారని, కనీసం 3 ప్రజా సంఘాల నిర్మాణం చేద్దామని అన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు వేమగిరి శ్యామ్యూల్ మాట్లాడుతూ శాఖ నిర్మాణం కోసం నడుం బిగించి పట్టుదలతో ప్రజా సంఘాల నిర్మాణం కొరకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఏసు రాజు మాట్లాడుతూ మండల శాఖ సమావేశంలో నిర్ణయాలను ఆచరించడం ద్వారా నిర్మాణాత్మకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళా నాయకులు సాక వరలక్ష్మి, కొల్లి వరలక్ష్మి మాట్లాడుతూ తోటి మహిళలకు రక్షణగా అందరు మహిళలు సంఘటితంగా పోరాటాలు చేయాలని అన్నారు. అనంతరం సమావేశంలో కనీసంగా 3 సంఘాలు నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. వాటిలో వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య, విద్యార్థి సంఘం తప్పకుండా ఉండాలన్నారు. గత కార్యక్రమాలపై కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు, మహిళలు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేపటి నుంచి దసరా సెలవులు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఈనెల మూడో తేదీ నుండి 13వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ పాఠశాలల సెలవుల సమాచారాన్ని ఎంఈఓల ద్వారా అన్ని పాఠశాల యాజమాన్యాలకు తెలియజేశారు. వాస్తవానికి దసరా సెలవులు ఈ నెల 5వ తేదీ నుండి ఇవ్వాలని ప్రభుత్వం ముందుగా అనుకున్నప్పటికీ 3వ తేదీ నుండి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానుండడంతో ఆరోజు నుండే దసరా సెలవులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యా సంచాలకులు వి.విజయ రామరాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు డిఈఓ అబ్రహం స్పష్టం చేశారు.

విశాఖ ఉక్కు పరిరక్షణకు ఉద్యమం

వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు

విశాలాంధ్ర-ఏలూరు: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఆపాలని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వం పేదలపట్ల, ప్రభుత్వ ఆస్తులపట్ల చిన్నచూపు చూస్తూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరణ చెయ్యాలని అవలంభిస్తున్న దుశ్చర్యకు నిరసనగా ఐక్య విద్యార్థి యువజన సంఘాల పిలుపు మేరకు మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం గం.10ల నుండి సాయంత్రం గం. 5ల వరకూ నిరాహార దీక్ష జరిగింది.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, కాపాడుకుంటాం..కాపాడుకుంటాం. విశాఖ ఉక్కును అంటూ నినాదాలు చేశారు.ఈ నిరాహార దీక్షకు ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా మాజీ కార్యదర్శి, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

▶మిగతా 2లో

ఉక్కు ప్రైవేటీకరణ యత్నాలను తిప్పికొట్టాలి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన



విశాలాంధ్ర - అమలాపురం : 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేయడానికి కేంద్రం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు దేవ రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళ వారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను తప్పుబట్టారు. కలెక్టరేట్ వద్ద ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్‌తో పాటు కన్వీనర్ బందారు బాలకృష్ణ, మోకా శ్రీను, ఉగ్గిరాల సురేష్, వై. వెంకట్, ఉగ్గిరాల నవీన్, కాళ్ళ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకునేందుకే పింఛన్లు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-పాలకోడేరు: పేద వర్గాలు, అనారోగ్య పీడితులను ఆదుకునేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున పింఛన్ల మొత్తాన్ని పెంచి అందజేస్తున్నదని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం పాలకోడేరు మండలం శృంగవృక్షం ప్రాస్పోగన మెమోరియల్ లెప్రసీ రిహబిలిటేషన్ సెంటర్‌లో సామాజిక పింఛన్లు,

పిడిఎస్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు, రేషన్ బియ్యం అందజేశారు. పింఛన్లు పంపిణీ చేస్తూనే వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదే ప్రాంగణంలో నివసిస్తున్న కుష్టురోగ బాధితుల కుటుంబాలను కలిసి పరామర్శించారు. ప్రభుత్వం అనారోగ్య బాధితులను ఆదుకునేందుకే పెద్ద ఎత్తున పింఛన్లను పెంచి అందజేస్తున్నదని వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రాస్పోగన మెమోరియల్ లెప్రసీ రిహబిలిటేషన్ సెంటర్ సేవలు అనిర్వచనీయమైన వన్నారు. కుష్టు వ్యాధి అంటువ్యాధి కాకపోయినా సమాజం దూరంగా ఉంచడం జరుగుతుందని, ఇటువంటి వారిని చేరదీసి ప్రేమతో అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పించడంతోపాటు, వారి ఆలనా,పాలన చూస్తున్న రిహబిలిటేషన్ సెంటర్ నిర్వాహకులు ధన్యులు అన్నారు. కార్యక్రమంలో ప్రాస్పోగన మెమోరియల్ లెప్రసీ రిహబిలిటేషన్ సెంటర్ ఫాదర్ గాబ్రియేలు తోట, నిర్వాహకురాలు సిస్టర్ లూర్దు మేరీ, అడ్మినిస్ట్రేషన్ సిస్టర్ బ్రెజిత్, డిఆర్‌డిఏ పిడి ఎమ్.ఎస్.ఎస్ వేణుగోపాల్, డీఎస్‌ఓ ఎన్.సరోజ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు, గ్రామ సర్పంచ్ జంగం సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వేబోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యునిగా మేలిమి లక్ష్మణరావు

విశాలాంధ్ర-ముదినేపల్లి : రైల్వేబోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యునిగా మేలిమి లక్ష్మణరావు (చిట్టిబాబు) నియమితుల య్యారు. ముదినేపల్లి మండలం చేవూరుపాలెం గ్రామానికి చెందిన లక్ష్మణరావు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సీనియర్ నాయకునిగా సుపరిచితమైన వ్యక్తి. బిజెపి అభివృద్ధికి కృషి చేసిన లక్ష్మణరావు (చిట్టిబాబు) కు

ఈ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సహకారంతో ఈ పదవి వచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, పలువురు బిజెపి నాయకులు ఆయనను అభినందించారు.

పోటీతత్వాన్ని పెంచేందుకు నగదు పురస్కారాలు

విశాలాంధ్ర-ముదినేపల్లి : విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచేందుకు నగదు పురస్కారాలు దోహదపడతాయని హెచ్ఎం వై.విజయ కుమార్ అన్నారు. ముదినేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మాగంటి బాపినీడు,

సువర్చల దంపతుల జ్ఞాపకార్థం వారి సంతానం సురేష్, కొసరాజు ఉషారాణి, నర్రా అనిత పాఠశాల పేరున రూ.3.40 లక్షల భారీ విరాళాన్ని ఇచ్చి దీనిపై వచ్చిన వడ్డీని ప్రతి సంవత్సరం ప్రతిభ నగదు అవార్డులను విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. మాగంటి బాపునీడు పాఠశాల హెచ్ఎం గా పనిచేసి ఉన్నత స్థితిలో విద్యార్థులను తీర్చిదిద్దారని వక్తలు కొనియాడారు.

గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమంలో బాపినీడు బావమరిది ఏఎస్ రావు క్రీడాభివృద్ధికి రూ.లక్ష ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కానుకొల్లు హెచ్ఎం వై మదన్ కుమార్ , యుటిఎఫ్ నాయకులు రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిరక్షణకు ఉద్యమం

(1వ పేజీ తరువాయి)

సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఆపాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

అనంతరం సాయంత్రం గం. 4:30లకు సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు సోమయ్య చేతుల మీదుగా నిమ్మరసాన్ని అందుకుని నిరాహార దీక్షను విరమించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా కన్వీనర్ శివకుమార్, ఏఐవైఎఫ్ కో కన్వీనర్ తోర్లపాటి రాజు, ఏఐవైఎఫ్ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి నాగరాజు,కృష్ణ, శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సన్మార్గంలో నడవాలి

(1వ పేజీ తరువాయి)

స్మారక ఫౌండేషన్ చైర్మన్ పూర్ణ చంద్ర గాంధీ మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశయాలు చిత్త శుద్ధిగా అమలు జరగాలంటే ఇటువంటి వారోత్సవాలు, పక్షోత్సవాలు నిర్వహించ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ట్రస్ట్ కార్యదర్శి రామచంద్ర రావు ట్రస్ట్ చేస్తున్న విధి విధానాలను వివరించారు. అనంతరం గాంధీజీ వేషధారణలను ధరించిన 89 నంది చిన్నారు లతో ఏర్పాటుచేసిన శాంతి ర్యాలీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభిం చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్ర రెడ్డి, భీమవరం తహసీల్దార్ రావి రాంబాబు, స్తూప పునః నిర్మాణ కమిటీ సభ్యులు ఇందుకూరి ప్రసాద్ రాజు, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి బాధ్యత

(1వ పేజీ తరువాయి)

నుంచి 3 కిలో మీటర్లమేర వట్లూరులోని సర్. సి.ఆర్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ప్రజలంద రిలో పర్యా వరణపై అవగాహన బాధ్యత కల్పించాలనే ఉద్దే శ్యంతో ఈ ర్యాలీ నిర్వహించినట్టు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవల్సిన బాధ్యత ఉంద న్నారు. ప్రజల్లో ఆరోగ్యంతో పాటు పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించడం కోసం సైకిల్ ర్యాలీని నిర్వహించి నట్టు తెలిపారు. జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్ర మంలో భాగంగా జిల్లాలో 6826 యూనిట్లను షెడ్యూల్ చేసుకొని ఈరోజు వరకు 6699 యూనిట్లు కార్యక్రమాలు పూర్తి చేసుకున్నా మన్నారు. ఇందులో భాగంగా 839 చెత్త తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలనే లక్ష్యానికి ఇంతవరకు 795 యూనిట్లలో చెత్త తొలగింపు కార్యక్రమం పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ ఎస్ఎంఆర్ పెదబాబు, జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు,డిఆర్‌డిఏ పిడి ఆర్ విజయరాజు, మున్సిపల్ కమిషనరు ఎన్. భానుప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కును కాపాడుకుంటాం

(1వ పేజీ తరువాయి)

పట్టించడానికి తిరుపతి లడ్డూని అడ్డం పెట్టుకోవడం సిగ్గుచేటని నాయకులు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొస్తున్నామంటూ హడావుడి చేస్తోందని, ఉన్న పరిశ్రమను కాపాడుకోవడం కోసం ఏం ప్రయత్నం చేస్తుందో ప్రజలకు సమాధానం చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ విధానాలు ఇలాగే కొనసాగితే ప్రజలు రోడ్లు మీదకు వచ్చి మరోసారి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పోరాటం తప్పదని, పాలకులను గద్దె దించేందుకు రోజులు దగ్గరపడ్డాయని నాయకులు పేర్కొన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన నిరసన దీక్షలకు కాంగ్రెస్ భీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ అంకెం సీతారాం, బీఎస్పీ సీనియర్ నాయకురాలు మువ్వల ఎస్తేరు రాణి మద్దతు తెలిపారు. కార్యక్ర మంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, వైవీ ఆనంద్,మల్లుల శ్రీనివాసరావు, ఎం.లక్ష్మీపతి, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షుడు లంకా కృష్ణమూర్తి, ఫార్వర్డ్ బ్లాక్ కార్మిక సంఘం నాయకులు దిండు శ్రీనివాసరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, పట్టణ పేదల సంక్షేమ సంఘం నాయకులు ఎం వైకుంఠ రావు, సిఐటియు నాయకులు మంద సూరిబాబు, జి. శిరీష్ కుమార్, ఇంజేటి శ్రీనివాస్, గోపాలకృష్ణంరాజు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తణుకులో : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేట్ పరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదని ఏఐటీయూసీ జిల్లా నాయకులు బొద్దాని నాగరాజు ,సిఐటియు జిల్లా కార్యదర్శి పి.వి ప్రతాప్ అన్నారు. మంగళవారం స్థానిక నరేంద్ర సెంటర్ లో

ఏఐటీయుసి-సిఐటీయు ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ నల్ల రిబ్బన్స్ ,ప్లేకార్డ్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు. విశాఖ ఉక్కు పరిశ్రమను సెయిల్ లో కలపాలని, గనులు కేటాయించాలని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని, తొలగించిన కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పించాలని, మోడీ డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు..ఈ సందర్భంగా బొద్దాని నాగరాజు, ప్రతాప్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు స్థాపన కోసం 32 మంది ప్రాణత్యాగం చేశారని అన్నారు. ఏపీలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమను మోదీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటినుండి ప్రయివేట్ పరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. విశాఖ ఉక్కు జోలికి వస్తే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి-సిఐటీయు నాయకులు బొద్దాని మురళి, బి. కిషోర్, యన్. రాధాకృష్ణ, యన్. ఆదినారాయణ బాబు, గుబ్బల గోపి, పి. దక్షిణా మూర్తి, గార రంగారావు,కె.అయ్యప్ప, వల్లూరి వెంకటేశ్వర రావు, సి. హెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బియస్ఎన్ఎల్ ఉద్యోగుల ద్విచక్రవాహన ర్యాలీ

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: బియస్ యన్ యల్ 25వ ఆవిర్భావ దినోత్సవం (సిల్వర్ జూబ్లీ ఫౌండేషన్ డే) సందర్భంగా మంగళవారం సంస్థ ఉద్యోగులు, టిప్ భాగస్వాములు తాడేపల్లిగూడెం పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ

నిర్వహించారు. వినియోగదారులకు బియస్ యన్ యల్ అందించే వివిధ ఆధునిక సేవల వివరాలను తెలిపే ప్లకార్డులను ఈసందర్భంగా ప్రదర్శించారు. ఈ కార్యక్ర మంలో డివిజనల్ ఇంజనీర్ కెవిఏపి సుబ్బారావు, సబ్ డివిజనల్ ఇంజనీర్లు జనార్ధన రావు, ప్రసాద్ జెటిఓలు మధుబాబు, సూర్రెడ్డి, నాగరాజు, పట్నాయక్, శంకర్ నాయక్, మూర్తి ఇతర ఉద్యోగులు,టిప్ భాగస్వాములు పాల్గొన్నారు.

చురుగ్గా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో పెన్షన్ల పంపిణీ విజయవంతంగా జరిగింది. మండలంలో 7,975 మంది పెన్షన్ పొందే వారు ఉండగా వీరిలో 7,650 మందికి మంగళవారం పెన్షన్లు అందించినట్లు అధికారులు తెలిపారు. పెన్షన్ల పంపిణీని ఎంపీడీవో వాణి పర్యవేక్షించారు. ఈ నెలకు సంబంధించి కొందరు పెన్షన్ దారులు మృతి చెందారని వీరిని మినహాయించి అర్హులందరికీ వీటిని సకాలంలో అందించే చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఉదయం నుంచే ఆయా గ్రామాలలో పంచాయితీ,రెవెన్యూ కార్యదర్శులు, సిబ్బంది పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. సకాలంలో పెన్షన్లు అందడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-లింగపాలెం: ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలి పారు. పొలం పిలు స్తుంది కార్యక్రమం కలరాయన గూడెం, మఠం గూడెంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం, సూక్ష్మ వ్యవసాయ విధానంపై రైతులకు సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం వల్ల ఎన్నో ప్రయోజ నాలు ఉన్నాయని వివరించారు. నీటిని పొదుపుగా వినియో గించుకునే పద్ధతులను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, పశు వైద్యాధికారి మహేష్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఖాదర్ రెడ్డి, తదితర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

విశాలాంధ్ర-లింగపాలెం: నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం నరసన్న పాలెం లో మంగళవారం విద్యుత్ షాక్ వల్ల కొమ్ము చంటి(24) మృతి చెందాడు. అమ్మానాన్నలకు ఆసరాగా ఉండాల్సిన కొడుకు మృతి చెందడంతో వీరి ఆవేదనకు

అంతులేకుండా ఉంది. ఇంటికి సరఫరా చేసే విద్యుత్తు వైర్లు కిందకు వేలాడుతుండటంతో తన ఇంటి స్లాబ్ పైకి ఎక్కి సరిజేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యాడు. ప్రమాద బారిన పడ్డ చంటిని లింగపాలెంప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. ఈ విషాద సంఘటన కుటుంబాన్ని కలిచివేసింది.

మీటర్ రీడర్లను క్రమబద్ధీకరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్‌ను రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ మీటర్ రీడర్స్ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఓ. శ్రీనివాసరావు, కోశాధికారి కే. మల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు

ఏలూరు జిల్లా మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు ఏలూరు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ పీర్ అహ్మద్ ఖాన్ కు విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ ను రెగ్యులర్ చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ మీటర్ రీడర్స్ ఓ. శ్రీనివాసరావు, కె. మల్లేశ్వరరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో మీటర్ రీడర్స్‌గా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. స్మార్ట్ మీటర్లు తీసుకొస్తున్న సందర్భంలో విద్యుత్ మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ మీటర్ రీడర్స్ కు ఎస్కో ఎకౌంట్స్ ఓపెన్ చేసి మీటర్ రీడర్స్ కు వేతనాలు ఆ అకౌంట్లో జమ చేయాలని వారు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ ద్వారా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు విజ్ఞప్తి చేశారు. డీఈఈ.టెక్నికల్‌ను కలిసిన వారిలో ఓ శ్రీనివాసరావు, కే మల్లేశ్వరరావు తో పాటు మీటర్ రీడర్స్ యూనియన్ ఏలూరు డివిజన్ ఉపాధ్యక్షులు కే మురళి బాబు, అనిల్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు వద్ద న్యాయవాదుల నిరసన

విశాలాంధ్ర -నూజివీడు :న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అడ్వకేట్స్ ఎమెండ్మెంట్ యాక్ట్‌ను రద్దు చేయాలని కోరుతూ నూజివీడు కోర్టు భవనాల సముదాయం వద్ద మంగళవారం న్యాయవాదులు నిరసన కార్యక్రమం

నిర్వహించారు. నూజివీడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్య క్షులు ఇందుపల్లి సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఈ యాక్ట్ వల్ల న్యాయవాదుల హక్కులకు భంగం కలుగుతుందని, న్యాయవ్యవస్థను, న్యాయవాద వృత్తిని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ యాక్ట్ ను తీసుకు వస్తుందని పేర్కొన్నారు. ఈ నిరసనలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమం అందించిన చంద్రబాబు

విశాలాంధ్ర-పెదవేగి: ఇచ్చిన మాటను నెరవేరుస్తూ రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నా పేదవాడి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే పింఛన్లు పెంచి అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుం దని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. కవ్వగుంట గ్రామంలో మంగళవారం జరిగిన ఎన్టీయార్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్ మంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పాల్గొన్నారు. గ్రామంలోని ఫించన్ లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అవ్వా తాత లను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి ఫించన్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా,సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ,గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్,కూటమి నాయకులు సుగసాని గంగయ్య సహా పలువురు టిడిపి, జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శృంగవృక్షం రైల్వే గేట్ ఐదు రోజులు మూసివేత

విశాలాంధ్ర- పాలకోడేరు :పాలకోడేరు మండలం శృంగ వృక్షం గ్రామంలో భీమవరం నుండి పాలకొల్లు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న రైల్వే గేటును గేట్ మరమ్మతుల నిమిత్తం ఈనెల మూడవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు ఐదు రోజులపాటు మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. భీమవరం నుంచి పాలకొల్లు వెళ్లే వాహనదారులు పాలకోడేరు మీదుగా నవుడూరు జంక్షన్ వైపు వెళ్లాలని, నరసాపురం వైపు వెళ్లే వాహనదారులు తాడేరు మత్స్యపురి మీదుగా వెళ్లాలని తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా నిరోధించాలి

విశాలాంధ్ర-తణుకు: భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి) ఆధ్వర్యంలో మంగళ వారం తణుకు భవన నిర్మాణ కార్మికుల యూనియన్ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు కొక్కిరిమెట్టి సత్తిబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొల్లాడ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇసుక విధానం పూర్తిగా విఫలమైందన్నారు. అక్రమ రవాణా ద్వారా అధిక ధరలకు అమ్ముతున్నా రన్నారు. నిర్మాణ యజమానులు ఇసుక అందడం లేదని ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్‌లో అనేక లోపాలు ఉన్నాయన్నారు. లారీ యజమానులు సిండికేటై ఇసుక అక్రమ మార్గంలో నడిపిస్తున్నారని విమర్శిం చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం పక్కదారి పట్టిందని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు రాసాబత్తుల అనుకుమార్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఇసుక లేక అనేకమంది కార్మికులు పనులు లేక రోడ్డుపైన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే మళ్ళీ భవన నిర్మాణ కార్మికులకు కష్టాలు తప్పవన్నారు. పలువురు కార్మికులు మాట్లాడుతూ కోరుకున్న ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఈ కష్టాలు ఏంటని కార్మికులు వాపోయారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లా డుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఉచిత ఇసుక ఖచ్చితంగా భవన యజమానులకు అందేటట్టు చూడాలని కోరారు. ఇసుక అందుబాటులోకి రావాలని, ఇసుక బుక్ చేసుకునే విధానం సరళం చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించాలని, అపరిష్కృత క్లైములు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో భవన నిర్మాణ కార్మికులు, జిల్లా కార్పెంటర్ సంఘ జాయింట్ సెక్రెటరీ గోడి నాగబాబు, తణుకు పట్టణ కార్పెంటర్ సంఘ అధ్యక్షులు కలగర్ల శేషగిరి బాబు, ప్రధాన కార్యదర్శి కొప్పోజు కొండబాబు, సహాయ కార్యదర్శి కిర్లంపల్లి నరేంద్ర, కోశాధికారి చిక్కాల సూర్య నారాయణ, భవన నిర్మాణ సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు వంగా రాధాకృష్ణ, నూకల నాగేంద్ర, గాలి దేవర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం

విశాలాంధ్ర- చింతలపూడి: చింతలపూడిలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని, తమ్మిలేరు నుంచి ఇసుక తెచ్చుకునేందుకు పర్మిషన్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) చింతలపూడి ఏరియా కమిటీ డిమాండ్ చేసింది.భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇసుక సమస్యను పరిష్కరించాలని మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చేపలి శ్రీను, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జూపూడి వసంత మాట్లాడుతూ చింతలపూడి ఏరియాలో సుమారు 5000 మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని ఇసుక లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చింతలపూడి కేంద్రంగా ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఏఐటియూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తోర్లపాటి బాబు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఇసుక పాయింట్ కుక్కునూరు మండలం ఇబ్రహీం పట్నంలో ఇచ్చారని అక్కడ్నుంచి చింతలపూడి ప్రాంతానికి ఇసుక రావాలంటే రవాణా

చార్జీలు అధికమవుతున్నాయన్నారు. చింతల పూడి కేంద్రంగా ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని జిల్లాలోనే ఉన్న తమ్మిలేరు నుంచి ఇసుక తెచ్చుకోవ డానికి అనుమతి ఇప్పించాలని,వాగులో, వంకల్లో ఇసుక ఉచితంగా తోలుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నా రెవిన్యూ పోలీసు వారు ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దారుకు అందజేశారు. ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు కె.సుధాకర్, కొత్త శ్రీను,చుండ్రు కృష్ణ,డి.నాగరాజు, అప్పారావు, ఆర్. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అర్హత లేనివారికి జగనన్న ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు

విశాలాంధ్ర - గణపవరం: గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. మండల కేంద్రమైన గణపవరం సచివాలయం-2లో జగన్నాథపురం, చిన్న రామచంద్రపురం ఉన్నాయి. అందులో నిరుపేదలకు జగనన్న ఇళ్ల స్థలాల విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. అర్హత లేనివారికి వీఆర్ఓ ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని, గల్ఫ్ దేశంలో ఉన్న వారికి కూడా పట్టా ఇచ్చారని, నిడమర్రు మండలం బావయపాలెం గ్రామానికి చెందిన ఒకరికి కూడా ఇళ్ల స్థలం ఇచ్చారని కానీ వారికి అర్హత లేదని, గతంలో ఇందిరమ్మ కాలనీలో ఇచ్చిన వారికి కూడా ఇళ్ల స్థలం మంజూరు చేశారని పేర్కొంటున్నారు. వలంటీరులకు, యానిమేటర్లకు అర్హత లేకపోయినా పట్టాలు మంజూరు చేశారని, అర్హత కలిగిన వారికి ఇవ్వలేదని కొంతమంది మంగళవారం విశాలాంధ్ర దృష్టికి తీసుకువచ్చారు. వీఆర్ఓ బదిలీ ని నిలుపుదల చేసి తహసీల్దార్ ఈ ఇళ్ల స్థలాల విషయం పరిశీలించి వీఆర్ఓ అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుని అప్పుడు బదిలీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

100 శాతం పెన్షన్ల పంపిణీకి చర్యలు

- మధ్యాహ్నం నాటికి 95 శాతం పూర్తి
- నగరంలో పెన్షన్ల పంపిణీని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక శాంతినగర్ సచివాలయం-2 పరిధిలో ఎన్టీఆర్

భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల సొమ్మును జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను తొలి రోజే పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నా మన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ల లబ్ధిదారు లతో కలెక్టర్ మాట్లాడుతూ మీకు ఎప్పటినుంచి పెన్షన్లు వస్తు న్నాయి, ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను అందిస్తున్నారా అంటూ పలు వివరాలను ఆరా తీశారు. జిల్లాలో మధ్యాహ్నం 4 గంటలకే 95 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయిందన్నారు. కలెక్టర్ వెంట డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, నగరపాలక కమిషనరు ఎన్. భాను ప్రతాప్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆర్ ఎన్.ఆర్.నాగేశ్వర రావు,తదితరులు ఉన్నారు.

ట్రిబుల్ ఐటీ ఫైనాన్స్ ఆఫీసర్‌గా నాగార్జున దేవి

విశాలాంధ్ర -నూజివీడు :నూజివీడు ట్రిబుల్ ఐటీ ఫైనాన్స్ ఆఫీసర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డి. నాగార్జున దేవి నియమితు లయ్యారు. ఈమె గతంలో స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్‌గా, ఫైనాన్స్ ఆఫీసర్‌గా పని చేశారు. ఫైనాన్స్ ఆఫీసర్‌గా ఎన్నికైన నాగార్జున దేవిని ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ అమరేంద్ర కుమార్, పరిపాలనాధికారి లక్ష్మణరావు అభినందించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-ఉంగుటూరు : నారాయణపురం వివేకానంద జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వ హిస్తున్న ఉపాధ్యాయులను విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు మంగళవారం సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు షేక్ నాగూర్ మీరా, ఉపాధ్యాయులు గొల్లపల్లి రామారావు, పి కేడివి ప్రసాద్ ఉత్తమ ఉపాధ్యాయు లుగా అవార్డు పొందిన సందర్భంగా నారాయణ పురంలోని రిటైర్డ్ ఆర్మీ బృందం వారిని సత్కరించారు.

మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్)

O.S.NO. 115 /2017

Between:

శ్రీ ఉండవల్లి తమ్మారావు ...వాది

AND

శ్రీ అరుమిల్లి కామేశ్వరరావు (DIED)

వగైరాలు ...ప్రతివాదులు

TO:

21వ ప్రతివాది: ముప్పల నాగసుధ (MUPPALA NAGA SUDHA), భర్త: సత్యనారాయణ, వయస్సు 47 సం॥లు, స్త్రీ, R/O. మారేడుబాక, కుకునూరు మండలం, ఏలూరు జిల్లా.

దావా సమన్సు

పై నెంబరు దావాలో 21వ ప్రతివాది అయిన మీకు దావా సమన్సు కోర్ట్ ద్వారా మరియు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఎన్నిసార్లు పంపించినను మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనకుండా నిలుపరించుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా దావా సమన్సు అమలు చెయ్యమని ఆర్డర్ వేసినందున, ఈ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియచేయడమైనది. కావున ది. 17-10-2024వ తేదీ ఉదయం 10.30 నిమిషములకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. ఆ రోజున మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి, మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది:17-10-2024

దుగ్గిరాల తాతారావు

వాది తరపు న్యాయవాది, కొవ్వూరు

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర-కామవరపుకోట: నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచ బోతున్న ప్రభుత్వం మందుబాబులకు మద్యం ధరలు తగ్గిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం 10 రకాలుగా పెంచి మద్యం వినియోగదారులకు భారం అవుతుందని నేడు కూటమి ప్రభుత్వం నూతన మద్యం సర్దుబాటు విధానాన్ని తీసుకొచ్చి మద్యం ధరలు తగ్గిస్తామని చెప్పటం మద్యపాన వినియోగదారులను పెంచడం కాదా అని ప్రశ్నించారు. ఉప్పు,పప్పు,చింతపండు వంట నూనెలు ధరలు తగ్గించాలని కూటమి పెద్దలకు అధికారం అప్పగించిన ప్రజలకు మేలు చేయాల్సిన ప్రభుత్వం నిసిగ్గుగా మద్యం ధరలు తగ్గించామని ప్రకటించడం సరికాదని అన్నారు.

అక్రమంగా గోవుల తరలింపు

విశాలాంధ్ర -నూజివీడు :అక్రమంగా గోవులను తరలిస్తున్న లారీని నూజివీడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున మైలవరం మండలం చంద్రాల నుంచి నంద్యాలకు ఎటువంటి అనుమతులు లేకుండా గోవులను తరలిస్తున్న లారీని నూజివీడు పెద్ద గాంధీ బొమ్మ సెంటర్లో నూజివీడు పట్టణ పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. నూజివీడు పట్టణ సిఐ సత్య శ్రీనివాస్ గోవుల అక్రమ తరలింపు పై విచారణ చేపట్టారు.

కైకరం హైస్కూల్‌కు గడ్డి కోసే యంత్రం బహూకరణ

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండలం కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు రూ. 15వేలు విలువ గల గడ్డి కోసే యంత్రాన్ని మంగళ వారం బహు కరించారు. హై స్కూల్ ఆవరణలో

గడ్డి బాగా పెరిగిపోవటంతో పాములు తిరుగుతున్నాయని, విద్యార్థులు ఆటలు ఆడటానికి ఇబ్బందిగా ఉండటంతో,గడ్డిని తొలగించుటకు కైకరం గ్రామస్తులు దాత కోనా శ్రీనివాసరావు గడ్డి కోసే యంత్రంను పాఠశాలకు అందచేసి,పాఠశాల గడ్డి సమస్యను తొలగించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుళ్ళ ప్రసాదరావు తెలిపారు. దాత కోనా శ్రీనివాసరావును ప్రధానోపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గుత్తికొండ రామ ప్రసాద్,సిరిపిరెడ్డి బలరాం,పెనుమాక వేంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దారిదోపిడి కేసులో నిందితుల అరెస్టు

విశాలాంధ్ర-నరసాపురం: మండలంలోని మొగల్తూరు స్టేషన్ పరిధి లోని రాజు గారి తోట గ్రామం వద్ద జరిగిన దారి దోపిడీ కేసును 24 గంటల్లో పోలీసులు ఛేదించారు దీనికి సంబంధించి

నిందితులు ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను తెలిపారు. నరసాపురం మండల రాజుగారి తోట దారి దోపిడీ కేసులో ప్రధాన నిందితుడు మేడిది వెంకటరెడ్డి, అతనికి సహకరించిన మరో 6 గురును అరెస్టు చేసి , రూ. 1లక్ష 70 వేలు నగదు, 2 బైక్ లు, విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నామన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన రేపాక చంద్రరావు గల్ఫ్ దేశాల నుండి వచ్చిన వారి వద్ద నుండి కరెన్సీ, వస్తువులు తక్కువ రేటుకు కొనుగోలు చేసి వ్యాపారం చేస్తూ ఉండేవాడు. అతనికి కేసులో ప్రధాన ముద్దాయికి మధ్య వ్యాపార విభేదాలు రావడంతో పథకం ప్రకారం అతనిపై దాడి చేయించి, రెండు లక్షల దోచుకుపోయారని తెలిపారు.

నర్సాపురంలోని ఒక లాడ్జిలో ఉన్నట్లు గుర్తించిన పోలీసు లు మంగళవారం అరెస్టు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సీఐ, మొగల్తూరు ఎస్సై, సిబ్బందిని డిఎస్పీ మురళీకృష్ణ అభినందించారు.

ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సజావుగా, సాఫీగా నిర్వహించేందుకు ఆయా మండలాలకు నియమించిన ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో 2024-25 ఖరీఫ్ పంట కాలంలో ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళికలో భాగంగా మండల ప్రత్యేక అధికారులతో ధాన్యం కొనుగోలు సన్నాహక ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ధాన్యం కొనుగోలులో, ఉంగుటూరు, భీమడోలు, దెందులూరు, పెదపాడు, నిడమర్రు, ముదినేపల్లి, పెదవేగి, పోలవరం, చింతలపూడి, జంగారెడ్డిగూడెం మండలాలు ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. నిడమర్రు మండలానికి జెడ్పి సిఇఒ, దెందులూరుకు జిల్లా వ్యవసాయ

శాఖ అధికారి, పెదపాడుకు మత్స్యశాఖ జెడి, భీమడోలుకు డిఆర్డిఏ పిడి, ముదినేపల్లికి డ్వామా పిడి, పెదవేగికి డిసివో, పోలవరం కు వయోజనవిద్య ఎడి,మండల ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారు. సమావేశంలో జంగారెడ్డిగూడెం ఆర్డిఓ కె. అద్దయ్య, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి .శ్రీలక్ష్మి , డిఎస్ఓ ఆర్ఎస్.ఎస్ రాజు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా, మత్స్యశాఖ జెడి నాగలింగాచారి, డిసివో శ్రీనివాసరావు, ఉప రవాణా కమిషనరు కరీమ్, వయోజనవిద్య ఎడి ప్రభాకరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణకు రేపు ఏలూరులో నిరసన

విశాలాంధ్ర -ఏలూరు: విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఈనెల 3న ఏలూరులో జరిగే నిరసన దీక్షను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఏలూరు పవర్ పేటలోని అన్నే భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.కె.ఎం.యు. జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్,కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన రావు, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. పెంటయ్య మాట్లాడారు.ఆంధ్రుల ఆత్మగౌరవా నికి ప్రతీకగా నిలిచే విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వ వైఖరిలో ఎలాంటి మార్పు లేదన్నారు. కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు,మంత్రుల తీరు, రాజకీయ నాయకుల ప్రకటనలు చూస్తుంటే విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పెద్ద కుట్ర జరుగుతోందనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం చెప్పేదానికి,చేస్తున్న పనులకు పొంతన లేదన్నారు.విశాఖ ఉక్కు కర్మాగారం పూర్తి స్థాయిలో నడవకపోవడంతో ఫర్నేస్‌ను మూసివేసి ఉత్పత్తిని తగ్గించారన్నారు.

75 లక్షల టన్నుల ఉత్పత్తి జరగాల్సి ఉండగా ఇప్పుడు 20లక్షల టన్నులకే పరిమితమైంద న్నారు.పూర్తి సామర్థ్యంతో నడపడానికి అవసరమైన బొగ్గు,ఇనుప ఖనిజం ఉక్కు మంత్రి ఆధ్వర్యంలోని ఎన్ ఎం డి సి,సెయిల్ వద్ద సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తే ఒక్క పైసా కూడా ఖర్చుకాదన్నారు.లక్ష కోట్లతో సెయిల్ విస్తరణ ప్రణాళిక రూపొందించా రని,విశాఖ స్టీల్ ప్లాంట్‌ను 20 మిలియన్ టన్నులకు విస్తరించేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 20 మిలియన్ టన్నుల విస్తరణ వల్ల వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను వెంటనే సెయిల్ లో విలీనం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మూడవ తేదీన జరిగే నిరసన దీక్షలో రైతులు, కౌలు రైతులు,వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మంచినీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : మండలంలోని కన్నాయిగుట్టలో మంచినీటి సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పరిష్కరించాలని సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ కారం దారయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. వరదలు వచ్చినప్పటినుండి మంచినీటి పథకాలు ఎక్కడా సక్రమంగా పనిచేయటం లేదన్నారు. కొంతకాలం ట్రాక్టర్లతో అందించిన ప్పటికీ శాశ్వతంగా పరిష్కారం చూపలేదన్నారు. నెలలు తరబడి బోర్లు పనిచేయకపోయినా పట్టించుకోకపోవడం సరైన చర్య కాదన్నారు. అతి ముఖ్యమైన నీటిని వెంటనే అందించాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా బోరు ఏర్పాటు చేసినా అది పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదని వెంటనే మరమ్మతు చేపట్టి గ్రామం మొత్తానికి నీరు అందేలా చేయాలని అధికారులు సూచించారు.

నూజివీడు ఎక్సైజ్ సీఐగా మస్తానయ్య

విశాలాంధ్ర -నూజివీడు :ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సీఐగా ఎ.మస్తానయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్యం పాలసీలో భాగంగా ఈనెల 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఆన్లైన్లో గాని ఆఫ్లైన్ లో గాని నూతన మద్యం షాపులకు అప్లై చేసుకోవచ్చు అన్నారు.నూజివీడు పరిధిలో మొత్తం 16 కొత్త మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.

సీనియర్ సిటిజన్లకు ఉచిత న్యాయ సలహాలు

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: వృద్ధుల సమస్యలు ఉచిత న్యాయ సలహాలు అంశంపై పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో మంగళవారం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వ ర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరి గింది. ఈ సందర్భంగా జూనియర్

సివిల్ జడ్జి కె. హరిబాబు మాట్లాడుతూ వృద్ధులకు సీనియర్ సిటిజన్లకు జరిగే అన్యాయాలను అరికట్టేందుకు ఉచిత న్యాయ సలహాలు అందించినట్లు తెలిపారు. ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటుచేసి తగు న్యాయం కోసం సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. న్యాయవాది ఇందుపల్లి సత్య ప్రకాష్ రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటిజన్లకు న్యాయ విజ్ఞాన సదస్సు ప్రాధాన్యత వివరించారు.

కలప అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

విశాలాంధ్ర-టి నరసాపురం: మర్రి గూడెం అడవిలో నుండి పామాయిల్ కలప అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ లను గ్రామస్తులు పట్టుకుని ఫారెస్ట్ అధికారులకు

అప్పగించిన సంఘటన మండలంలోని గట్టుగూడెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గట్టు గూడెం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అడవిలో కలపను గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారని గుర్తించిన విఎస్ఎస్ సభ్యులు తుట్టి రామచంద్రం, పూనెం ప్రకాష్, తుట్టి రాము, పూనెం శ్రీనివాస్ మరికొందరు గత 15 రోజులుగా కాపలా కాస్తున్నారు. ఆరుగురు వ్యక్తులు రెండు ట్రాక్టర్ లపై కలప తరలిస్తుండగా పట్టుకుని ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. ఫారెస్ట్ అధికారులు రెండు ట్రాక్టర్ల కలప స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు.

ఎంపీటీసీ రాజేంద్ర ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-టి నరసాపురం: ఎంపీటీసీ మాజీ సర్పంచ్ గాది రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు శ్రీను రాజు, జెడ్పిటిసి సామంత పూడి

బాల సూర్యనారాయణరాజు అన్నారు. వల్లంపట్ల పంచాయతీ మల్లుకుంటకు చెందిన రాజేంద్ర ప్రసాద్ రెడ్డి గుండెపోటుతో సోమవారం మృతి చెందినట్లు వారు తెలిపారు. పార్టీ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని వివరించారు. ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియ జేశారు. సంతాపం తెలియజేసిన వారిలో తుమ్మూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME

I, **METIKAY VENKAT RATNAM (new name) W/o Metikay Rajeswara Rao** previously called **GANUBOLU VENKAT RATNAM** (old name) resident of H. No 1-29 main road, gollalakoderu village, Palaakoderu mandal, west godavari-534202, AP. Do hereby declare that i have changed my name from **Ganumolu Venkat Ratnam** (old name as per pass port) to **Metikay Venkat Ratnam** (New Name) for future all purposes.

CHANGE OF NAME

I, **UPPU LAKSHMI SUNDARI BAI ,W/o PATTEM LAKSHMANA RAO,** Resident of D.No 1-175/1, Pattemvari Street, Goteru, Iragavaram Mandal, West Godavari District, A.P. i have changed my name from **UPPU LAKSHMI SUNDARI BAI** (Old Name to **PATTEM LAKSHMI SUNDARI BAI** (New Name) Hence forth Iam being called as **PATTEM LAKSHMI SUNDARI BAI** (New Name) for future all purposes.

వన్నెచింతలపూడి హైస్కూల్ కాంప్లెక్స్ తరలింపుపై పునరాలోచన చేయాలి : భీమమహేష్

విశాలాంధ్ర - అమలాపురం : అన్ని సదుపాయాలు ఉన్న స్కూల్ కాదని, ప్రస్తుతం ఉన్న స్కూల్ కాంప్లెక్స్ వేరే చోటకు మార్పు చేయడం దారుణమని విద్యకమిటీ సభ్యుడు పరమట భీమ మహేష్ సోమవారం స్పందన కార్యక్రమంలో స్కూల్ కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భీమ మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ రాష్ట్రంలో అన్ని స్కూల్ కాంప్లెక్సలను సదుపాయాలు బట్టి ఏర్పాటు చేయాలనీ ఆదేశిస్తే, అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి (సమనస) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు సుమారు 288 విద్యార్థులు, 14 మంది ఉపాధ్యాయులు, 18 తరగతి గదులు, విశాలమైన ఆట స్థలము ఉన్న గాని కొన్నాళ్ళుగా స్కూల్లో ప్రతి నెలకు రెండు రోజులు సమావేశం జరుగుతున్న, వాటికీ సంబంధించి అన్ని సదుపాయాలు ఉన్నాగాని, అమలాపురం విద్యాశాఖ అధికారులు ఈ నిబంధనలు పాటించుకుండా వన్నె చింతలపూడి స్కూల్ కాంప్లెక్స్ తరలిస్తున్నారని తెలిపారు. ఇప్పటికి అయినా అధికారులు పునరాలోచన చేసి అన్ని సదుపాయాలు ఉన్న వన్నె చింతలపూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న స్కూల్ కాంప్లెక్స్ వేరే చోటకు తరలించకుండా అక్కడే ఉంచాలని అధికారులను భీమ మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో వస్కా సత్యానందం, పరమట భవాని, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా విద్యార్థులు :

విజయవాడ వరద బాధితులకు తమ వంతు సహాయం చేయాలనే మానవత్వ దృక్పథంతో అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి (సమనస)జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీఎం సహాయ నిధికి రూ.15 వేల చెక్కును మంగళవారం అంబేద్కర్ కోనసీమ జాయింట్ కలెక్టర్ నిషాంతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, జి నాగసత్యనారాయణ, బి సత్యనారాయణ, టివిఎన్ వి సుబ్రహ్మణ్యం, విద్యా కమిటీ చైర్మన్ ఎలిపే ముత్యాలబాబు, కమిటీ సభ్యులు పరమట భీమ మహేష్ పాల్గొన్నారు.

రామకృష్ణ మిషన్‌కు రూ. లక్ష విరాళం

విశాలాంధ్ర - అనపర్తి : గిరిజనులు,పేదలకు 35 ఏళ్లగా వైద్య సేవలందిస్తున్న రాజమహేంద్రవరం రామకృష్ణ మిషన్ కు అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి లక్ష విరాళం అందించడంపై ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సమితి దాతృత్వాన్ని ప్రశంసించారు. మంగళవారం స్థానిక స్వామి వివేకానంద సెంటర్లో అనపర్తి శ్రీ రామకృష్ణ సేవాసమితి సమకూర్చిన రూ. లక్ష చెక్కును ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రామకృష్ణ మిషన్ చారిటబుల్ డిస్పెన్సరీ డైరెక్టర్ స్వామి రఘువీరా నందజీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి (బుల్లి తమ్ము), కేతని సుందర రామారెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యులు ఎం దుర్గాప్రసాద్, కార్యదర్శులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, కొవ్వూరి సత్తిరెడ్డి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి (లెఫ్ట్), టిడిపి నేతలు సత్తి దేవదాన రెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రైస్ మిల్లర్స్ జాయింట్ సెక్రటరీగా వైట్ల

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఆలమూరుకు చెందిన కృష్ణ ప్రభాస్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ వైట్ల కనకదుర్గారావు నియమితులయ్యారు. రాష్ట్ర కార్యవర్గం నుండి ఆయనకు సమాచారం అందించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారం చేయటంలో దుర్గారావు కీలక పాత్ర పోషించేవారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ ట్రెజరర్‌గా పనిచేశారు. రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీలో 35 సంవత్సరాల అపార అనుభవం కలిగి ఉన్నారు. రాష్ట్ర కార్యవర్గంలో జాయింట్ సెక్రెటరీ పదవి కోసం ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎంపికలో రాష్ట్ర నాయకులు వైట్ల కనక దుర్గారావు పేరును సూచించడంతో ఆ మేరకు జాయింట్ సెక్రటరీగా నియ మించారు. ఈ మేరకు వైట్ల కనకదుర్గారావును పలువురు రైస్ మిల్లర్స్, రైతులు అభినందించారు.

చెకుముకి పోటీల్లో అంకంపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. మొదటిగా అంకంపాలెం హైస్కూల్ లో జరిగిన జన విజ్ఞాన వేదిక వారు నిర్వహించే చెకుముకి టాలెంట్ పరీక్షకు స్కూలు నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికై మండల స్థాయికి వెళ్లారు. మంగళవారం ఆత్రేయ పురం మండలం మహర్షి విద్యా నికేతన్‌లో జరిగిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షల్లో అంకంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నారులు ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. స్కూలు బోధన సిబ్బంది, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మహర్షి విద్యానికేతన్ అధినేత రామరాజు మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) ప్రశంసా పత్రాన్ని షీల్డ్‌ను అందజేశారు. స్కూలును మండలంలో ప్రథమ స్థాయిలో నిలిపిన విద్యార్థులు పి పవన్ కుమార్ (10వ తరగతి), ఎమ్ భవాని (9వ తరగతి) కుసుమే అంకిత్ ప్రవీణ్ (8వ తరగతి)లను ఎమ్ఈఓ వరప్రసాద్, అంకంపాలెం జడ్పీ హైస్కూల్ హెడ్ మాస్టర్ పి పరిమళ కుమారి, గ్రామ నాయకులు కరుటూరి నరసింహారావు, గరపాటి గంగారాం చౌదరి, సర్పంచ్ ముత్తా బత్తుల రాజు, కుడప కృష్ణ మూర్తి అభినందించారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు జగ్గంపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన 9మంది క్రీడాకారులు కబడ్డీ, పవర్ లిఫ్టింగ్ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీఎస్ రంగారావు మంగళవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న జిల్లా సెలక్షన్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 14 కబడ్డీ విభాగంలో సిహెచ్ పుష్ప బి రత్నకుమారి, సిహెచ్ రితిక జ్యోతి, జి శశాంక్, డి దుర్గాప్రసాద్ ఎంపికయినట్టు చెప్పారు. అండర్ 17 కబడ్డీ విభాగంలో ఎం శ్యామ్, ఎ గంగాభవాని, పవర్ లిఫ్టింగ్ విభాగంలో పి.రాణి, కె ప్రసన్న కుమార్ ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, పాఠశాల పిఈటిలు బి మురళి కుమార్, బి నీలకంఠేశ్వరరావు, కృష్ణ మోహన్, మూర్తి, హుస్నారా బేగం పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఏపీ స్టేట్ బేవరేజ్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మద్యం డిపో పరిధిలోని సుమారు 157 షాపుల సూపర్‌వైజర్స్, ఇతర ఉద్యోగుల కాలవ్యవధి సోమవారంతో ముగిసింది, అయితే నేటి వరకు ప్రభుత్వం నుంచి వారి ఉద్యోగ భద్రత విషయంలో సానుకూల స్పందన రాకపోవడంతో విధులకు హాజరు కాలేదు. ప్రైవేటు మద్యం షాపులకు నేటి నుండి దరఖాస్తులు ఆహ్వానించడంతో మద్యం షాపుల్లో పనిచేస్తున్న వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. సామర్లకోట మద్యం డిపో పరిధిలో సుమారు 800 మంది రాష్ట్రవ్యాప్తంగా 15,000 మంది ఉపాధి కోల్పోతున్నామని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కరోనా లాంటి క్లిష్ట పనిచేశామని. ప్రభుత్వం తలుచుకుంటే ఎక్కడో చోట అవుట్సోర్సింగ్‌లో అవకాశం కల్పించవచ్చని కుటుంబాలను ఆదుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ స్పందించకపోతే కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని జిల్లా యూనియన్ సభ్యులు చిట్టిబాబు తదితరులు డిపో మేనేజర్‌కి తెలియజేశారు.

అక్రమ ఇసుక రవాణా పై చర్యలు

విశాలాంధ్ర - సీతానగరం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో తహసిల్దార్ శ్రీనివాస్ అక్రమ ఇసుక రవాణా పై చర్యలు వేగవంతం చేశారు. దీనిలో భాగంగా విఆర్ఓ, విఆర్ఏలకు రాత్రి సమయంలో ప్రత్యేక విధులను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా సోమవారం అర్ధ రాత్రి బొబ్బిలంక గ్రామంలో విధులు నిర్వ హిస్తున్న రెవెన్యూ అధికారులకు అర్ధరాత్రి అక్రమ ఇసుక రవాణా చేస్తూ ఒక ట్రాక్టర్ పట్టుబడింది. దానిని రెవెన్యూ అధికారులు అదుపులోకి తీసుకొని స్థానిక సీతానగరం పోలీస్ స్టేషన్ క తరలించి కేసు నమోదు చేశారు. ఇక పై అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని కలవచర్ల, పెనికేరు గ్రామాలలో పలువురు లబ్ధిదారులకు మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ముందుగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు ఇటీవల రాష్ట్ర టూరిజం డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెర్ల గోపాలస్వామి, ఈదల నల్ల బాబు, ఒంటిపల్లి సతీష్ కుమార్, నామాల సత్తిబాబు, వడ్డీ వెంకన్న ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీవోకి అభినందనలు

విశాలాంధ్ర - పెదపూడి : పెదపూడి మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ ఇంచార్జ్ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి చొరవతో ఉదయం 9:30 గంటలకే 84 శాతం పంపిణీ చేసి జిల్లాలో ముందు స్థానంలో నిలిచింది. గత నెలలో కూడా ఇదే తరహాలో పింఛన్లు పంపిణీ చేసి ముందు స్థానంలో నిలవడం విశేషం. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి, సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, మండల నాయకులు గంగాధర చౌదరి, అమ్మన్న చౌదరి, కృష్ణ, శివరామ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ వరప్రసాద్ అభినందించారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు అక్షర విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - జగ్గంపేట : ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న అండర్ 17 పోటీల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్‌కు జగ్గంపేట అక్షర జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపికయ్యాడు. మండలంలోని మల్లిసాల గ్రామానికి చెందిన బోడకుర్తి పెరుమాళ్ళు అక్షర కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ ఎంపికలు సోమవారం జిల్లా కేంద్రమైన కాకినాడ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో జరిగాయి. ఈ అండర్ 17 పోటీలకు పెరుమాళ్ళు ఎంపిక కావడం పట్ల కళాశాల చైర్మన్ సతీష్‌బాబు, కరస్పాండెంట్ రవికిషోర్, ఆళ్ళ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్, పిఈటీ శ్రీరామ్, అక్షర ఉపాధ్యాయులు అభినందించారు.

జనకళ్యాణ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం గవర్నమెంట్ గర్ల్స్ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ కడియం శిరీషా పర్యవేక్షణలో జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రివెన్షన్ యూనిట్ అమలాపురం వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమలాపురం ఏరియా హాస్పిటల్ పిపిటిసిటి కౌన్సిలర్ ఏ రామరాజు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది , రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, చికిత్స గూర్చి, అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సిబ్బంది జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రివెన్షన్ యూనిట్ ఏఎన్ఎమ్ కే వెంకట రమణి ఔట్రీచ్ వర్కర్స్ చిన్నం శాంతి, ముసిని జ్యోతి, పీర్ ఎడ్యుకేటర్స్ అమల, ఎం శ్యామల పాల్గొన్నారు.

శ్రీనివాసా కళాశాలలో స్వచ్ఛతా హి సేవ

విశాలాంధ్ర - కాట్రేనికోన : చెయ్యేరు శ్రీనివాసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రధాన మంత్రి మన్ కీ బాత్ పిలుపు మేరకు సోమవారం స్వచ్ఛతా హి సేవ, పరిశుభ్రత, సేవ గాంధీ జయంతి పురస్కరించుకుని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పరిశుభ్రతతో కూడిన వాతావరణము సృష్టించుటకు వివిధ కార్యక్రమముల్ని కళాశాల ప్రిన్స్ పాల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ కుమార్ ప్రారంభించారు. ఆయన ప్రసంగిస్తూ గాంధీ జయంతి దినోత్సవ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతా మీ సేవా కార్యక్రమమును గత వారము రోజులనుంచి నిర్వహిస్తున్నామన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షించవచ్చని అన్నారు. పరిశుభ్రత పునరుద్ధరణకు సంబంధించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోకళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డివిఎస్ వర్మ, కళాశాల పాలకవర్గ సభ్యులు సందీప్, కళాశాల విద్యాశాఖాధికారిణి డా జయలక్ష్మి, ఎన్ఎస్ ఎస్సి భాగాధిపతి, ఎం వెంకటేశ్వర్రావు, కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని మల్లిశాల గ్రామ శివారు నిర్వహిస్తున్న సారా బట్టీ పోలీసులు దాడి చేసి, 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. దీనికి సంబంధించి జగ్గంపేట ఎస్సై రఘునాథరావు తనకు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం తన సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో సారా తయారు చేసేందుకు డ్రమ్ములలో నిల్వ ఉంచిన 400 వందల లీటర్ల బెల్లపు ఊటని ధ్వంసం చేశామన్నారు. అక్రమంగా సారా తయారీకి పాల్పడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి 5 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, కేసు నమోదుచేసి కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్సై తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

జిల్లా వ్యవసాయశాఖాధికారి మాధవరావు

విశాలాంధ్ర - రాజానగరం : వరి సాగులో ఖర్చులు తగ్గించుకునేందుకు రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలనీ తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్.మాధవ రావు అన్నారు. మండల వ్యవసాయ శాఖాధికారి ఎస్ కె ఇమామి ఖాసిం ఆధ్వర్యంలో మండలంలోని కానవరం గ్రామంలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి విచ్చేసిన ఆయన స్థానిక రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారి మాధవ రావు మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని కోరారు. అదే విధంగా సేంద్రియ ఎరువుల వాడకం పెంచి ప్రకృతి వ్యవసాయం చెయ్యాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పశు సంవర్ధక శాఖ సహాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు హరిక, పిఏసిఎస్ సీఈఓ దుర్గారావు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వృద్ధుల దినోత్సవం

విశాలాంధ్ర - పిఠాపురం : బాల్యంలో ఉన్న అవస్థలు అన్నీ మరలా వృద్ధాప్యంలో పునరావృతం అవుతాయని, మానవ ఆధ్యాత్మిక బాంధవ్యం అలవరచుకోని, చిన్నతనంలో మనల్ని అల్లారు ముద్దుగా పెంచిన మనల్ని మరలా వారు వృద్ధాప్యంలోకి వచ్చిన తర్వాత, వారికి సరైన రక్షణ ఏర్పాటు చేసి, వారిని సంతోష పరచాలని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డా ఉమర్ ఆలీషా స్వామి వారు అనుగ్రహ భాషణ చేశారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా పొడగట్లపల్లి గ్రామంలో డా జగన్మోహన్‌రావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన జ్ఞాన చైతన్య సదస్సుకు శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డా ఉమర్ ఆలీషా ముఖ్య అతిథిగా విచ్చే 54 మంది వృద్ధులకు శాలువ కప్పి, నూతన వస్త్రాలు బహుకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 9మంది వేద పండితులు ప్రవర చదివి గురువుకి ఆశీర్వచనం చేశారు. వేద పండితులను స్వామి ఘనంగా సన్మానించారు. ప్రముఖ యోగా గురువు కర్రి సత్యనారాయణ రెడ్డి, వాసవి కల్యాణ మండపం అధ్యక్షులు పులవర్తి గోపాలకృష్ణ, గోపిశెట్టి రామ ప్రసాద్, పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ముందస్తు దసరా మహోత్సవాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు దసరా మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అమ్మవార్ల వేషధారణలో అందర్నీ ఆకర్షించారు. ముఖ్యంగా బాల త్రిపుర సుందరి, మహిషాసుర మర్దని, గాయత్రి, లలితా త్రిపుర సుందరి, అన్నపూర్ణ గాయత్రి, సరస్వతి, కనకదుర్గమ్మ వేషధారణలో ఆకర్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిషోర్ దసరా మహోత్సవాలు ప్రాధాన్యత వివరించారు. ప్రతి విద్యార్థి స్త్రీ యొక్క మహోన్నతుని తెలుసుకోవాలని అన్నారు. స్త్రీ శక్తి పార్వతి లక్ష్మి సరస్వతి ప్రతిరూపాలని, పార్వతి శక్తినిస్తే లక్ష్మి సంపదలను, సరస్వతి విద్యలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పార్థసారధి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వృద్ధులు దేవుడితో సమానం

విశాలాంధ్ర-దేవరపల్లి: వృద్ధులు మన అమూల్య సంపదని, వారిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దేవరపల్లి మండలం ఎర్నగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా సీనియర్ మేనేజర్ గుడివాడ సురేంద్రనాథ్ నాయుడు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం కృష్ణం పాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వృద్ధుల ఆశ్రమంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు పండ్లు సీట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు దేవుడితో సమానమని వారిని కాపాడుకోవాలని అన్నారు . తల్లిదండ్రులను మించిన దైవం లేదని, భావంతోనే వృద్ధులను పూజించాలన్నారు. వృద్ధులకు ఆశ్రయం ఇచ్చిన నిర్వాహకురాలు గుద్దే శ్యామలాదేవిని అభినందించారు. వృద్ధాశ్రమానికి పదివేల రూపాయలు విలువ చేసి ఆరు సీలింగ్ ఫ్యాన్‌లను అందజేశారు. తాడేపల్లిగూడెం సంఘమిత్ర పాఠశాల నిర్వ హకురాలు రేణుకా దేవి వృద్ధులకు అనేక విషయాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ శ్రీనివాస్ గుంపుల సత్య కృష్ణ స్థానిక నేతలు ధూళిపూడి రవీంద్ర, పుట్టాపోసి బాబు పాల్గొన్నారు.

నూతన ఇసుక విధానంతో రోడ్డెక్కిన కార్మికులు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : ఇసుక కొరత ఏర్పడడంతో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, వేలాది మంది భవన నిర్మాణం ,అనుబంధ రంగాల కార్మికులు రోడ్డున పడ్డారని రామ చంద్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. మంగళవారం యూనియన్ సభ్యులతో ధర్నా నిర్వహించారు. నూతన ఇసుక విధానంతో ఉపాధి లేక అప్పు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఆదిత్యలో ముగిసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ కంప్యూటింగ్ అనే అంశం పై ఆరు రోజుల పాటు విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం బుధవారం వరకు జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రతినిధి ఎల్ లోవరాజు నిర్వహించారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ కంప్యూటింగ్‌లో పలు సూచనలు సలహాలను ఈ వర్క్ షాప్‌లో అందించారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ అడ్మిన్ డాక్టర్ వైఈఎస్ సుబ్బారావు, డీన్ కెరీర్ గైడెన్స్ డాక్టర్ ఎన్ కిషోర్, డీన్ ఐ క్యూ ఎసి డాక్టర్ జి సంజీవ్ రావు, విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ మూర్తి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

నవోదయ విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కరప : నవోదయ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించినట్టు ఎంఈఓ బుల్లి కృష్ణవేణి పేర్కొన్నారు. యంగ్ మైండ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వాకాడ వెంకటరమణ, చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు హలీం పిల్లలకు కిట్స్ అందించారని ఆమె పేర్కొన్నారు. ఎంఈఓ 2.పి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహించడం వలన వారిలో నైపుణ్యం పెరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలో ఉన్న 140 మంది నవోదయ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవితకు శాస్త్రీయ దృక్పథం అవసరం

విశాలాంధ్ర - కరప : భవితకు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేయడంలో ఉపాధ్యాయులు కృషి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంఈఓ బుల్లి కృష్ణవేణి పేర్కొన్నారు. చెకుముకి సంబరాలలో భాగంగా మండలంలోని గురచనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం లోనూ గొరిపూడి విద్యార్థులు, జూనియర్ విభాగంలో రెండవ స్థానంలోనూ ప్రైవేట్ స్కూల్స్ నుంచి ఎస్సేరు పబ్లిక్ స్కూల్ నుంచి ప్రథమ ద్వితీయ బహుమతులను విద్యార్థులు గెలుచుకొన్నారని ఆమె తెలిపారు. ఎంఈఓ 2 పి సత్యనారాయణ, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రామారావు పాల్గొని విద్యార్థులకు మెమొంటోస్ అందించారు. భావితరాలకు విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కల్పించుకుని భవిష్యత్తు మేధావులుగా, సైంటిస్టులుగా ఎదగాలని వారి కోరారు. జిల్లా స్థాయి చికుముకి పోటీలకు కరప మండలం నుండి విద్యార్థులు పంపిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, యంగ్ మైండ్ సంస్థ కన్వీనర్ వెంకటరమణ, అలీమ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోషకాహార మహోత్సవాలు

విశాలాంధ్ర - కొవ్వూరు : పోషకాహారం మహోత్సవాలు పురస్కరించుకొని సోమవారం వాడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం హిందుస్థాన్ యూనిలీవర్ వారి సామాహిక బాధ్యతలో భాగంగా అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు యుగంధర్ మాట్లాడుతూ పోషకాహార ప్రాముఖ్యత, రక్తహీనత వలన కలిగే ఇబ్బందులు గురించి కిశోర బాలికలకు తెలిపారు. జంక్ ఫుడ్ లకు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం అమెరికన్ ఇండియా ఫౌండేషన్ బ్లాక్ కోఆర్డినేటర్ దీపిక మాట్లాడుతూ మా సంస్థ ద్వారా పోషకాహార కార్యక్రమం నాలుగు మండలాల్లో జరుగుతుందని, కిషోర్ బాల బాలికలకు అందుబాటులో లభించే పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను అందిస్తామని తెలిపారు. న్యూట్రిషన్ బట్టీ ఏర్పాటు చేస్తున్న పోషకాహార పదార్థాలను పరిశీలించారు.

మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం మండలం స్థాయి చెకుముకి పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో ఏడు ప్రభుత్వ , 5 ప్రైవేట్ పాఠశాలలు నుండి 36 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో ఒకో పాఠశాల నుండి ఒకో టీమ్ చప్పున టీమ్‌కు ముగ్గురు విద్యార్థులు ఉండేలా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ సతీష్ బాబు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు వీరభద్రర ముఖ్య అతిథిగా జరిగాయి. దీనిలో రఘుదేవపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇదే గ్రామానికి చెందిన శ్రీ హర్ష వర్ధన్ ప్రైవేటు పాఠశాలల టీమ్‌లు గెలుపొందారు. వీరు అక్టోబర్ 27న రాజమహేంద్రవరంలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం యూటీఎఫ్ ప్రెసిడెంట్ పాపారావు, జెవివి అధ్యక్షులు డాక్టర్ సత్యం, రమేష్ బాబు, ఉపాధ్యాయులు సతీబాబు, దుర్గా ప్రసాద్, మోహన్‌రావు, దేవిడ్‌రాజు, కిషోర్‌కుమార్, పీవీబీ కుమార్, పీడీ సుబ్రహ్మణ్యం, శంకర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర 2047 పై వర్క్ షాప్

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో రమేష్, తహశీల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన స్వర్ణాంధ్ర 2047 పై మండల అధికారులతో వర్క్ షాప్ నిర్వహించారు. దీనిలో 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో మరింత అభివృద్ధి సాధించే విధంగా అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని అన్నారు. అలాగే యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా నైపుణ్య శిక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

'చెకుముకి' విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - రాజోలు : మలికిపురం మండలం బట్టేలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చెకుముకి మండల స్థాయి పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలలో ప్రథమ స్థానంలో బట్టేలంక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ఇరుసుమండ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలోనూ, చింతల మోరి ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. అలాగే ప్రైవేటు పాఠశాలల నుండి భాష్యం విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలువగా, లక్ష్య స్కూల్, వివేకానంద స్కూల్ విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు మలికిపురం మండల విద్యాశాఖాధికారి వైవి సత్యనారాయణ బహుమతులు అందజేశారు. బట్టేలంక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిఎస్ హనుమంతరావు రావు, జనవిజ్ఞాన వేదిక మలికిపురం మండలశాఖ గౌరవ అధ్యక్షులు సిహెచ్ తులసి రావు, బతినేడి శ్రీనివాసరావు, జనవిజ్ఞాన వేదిక మలికిపురం మండలం అధ్యక్షుడు వివేకానంద ప్రసాద్, సెక్రెటరీ సిహెచ్ మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు యన్ రమేష్ ఆయా పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా బాలయోగి 73వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - తాళ్లరేవు : మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో ఉన్న బాలయోగి విగ్రహానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) మాట్లాడుతూ కోనసీమ ముద్దు బిడ్డగా అందరికీ పరిచయమైన భారతదేశ లోక్ సభ స్పీకర్ బాలయోగి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరువలేనివి అన్నారు, యానాం ఎదుర్లంక బ్రిడ్జి నిర్మాణం చిన్న ఉదాహరణ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమం జక్కల ప్రసాద్ బాబు అధ్యక్షతన జరిగింది, టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, పొన్నమండ రామలక్ష్మి, వెంటపల్లి ఉమా, హేమలత, వాడ్రేవు వీరబాబు, మోర్త భైరవమూర్తి, అత్తిలి బాబూరావు, కట్టా త్రిమూర్తులు, వినోద్, సూరిబాబు, సతీబాబు, వి కృష్ణ, వాశంసెట్టి శ్రీను, తాతీలు, దుర్గా ప్రసాద్, శ్రీను, రమేష్, చక్రవర్తి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల జీవిత అనుభవాలు

యువతకు మార్గదర్శకం కావాలి

జేసీ రాహుల్ మీనా

విశాలాంధ్ర - కాకినాడ : సీనియర్ సిటిజన్ల అపార జీవిత అనుభవాలు యువతకు మార్గదర్శకం కావాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. మంగళవారం "ప్రపంచ వృద్ధుల దినోత్సవం" పురస్కరించుకుని, స్థానిక మెహర్ నగర్‌లోని 'మానవతా ఫౌండేషన్' ద్వారా నడుపుతున్న వృద్ధాశ్రమంలో, కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ""వృద్ధుల సన్మానం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ముఖ్య అతిథిగా పాల్గొని వృద్ధులను సత్కరించారు. ఈ సందర్భంగా, ఆయన వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న ముప్పై మంది వృద్ధులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారికి అందుతున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వినికిడి యంత్రాలు, నడవలేని వారికి ట్రై సైకిళ్లు మంజూరుకు చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. వృద్ధుల సంక్షేమంలో యువత, ముఖ్యంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల భాగస్వామ్యం అవసరమన్నారు. పూర్వపు తరాల అనుభవాల బాటలో నడిచి, సేవా దృక్పథంతో జీవితాలను తేజోవంతంగా మార్చుకోవాలని యువతను కోరారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను అభినందించి, వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. కాకినాడ, పెద్దాపురం రెవిన్యూ డివిజన్‌లలో వృద్ధుల రక్షణ చట్టం పరిధిలో కౌన్సిలర్లను నియమించాలని, జిల్లా స్థాయిలో అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటు అవసరాన్ని కోరగా, తప్పనిసరిగా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎవరికైనా అవసరం ఉంటే తనకు ఈ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా తెలియ పరిస్తే, మంజూరు చేయిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షులు భళ్లమూడి సూర్య నారాయణ మూర్తి, వృద్ధుల రక్షణ చట్టం, వినియోగదార్ల హక్కులు గురించి సోదాహరణంగా వివరించారు. జిల్లా కార్యదర్శి సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కా వి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొరుప్రోలు గౌరినాయుడు, ఇతర సభ్యులు, అడ్వకేట్ పి శ్రీనివాస రావు, వృద్ధాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా, జిల్లాపరిషత్ రిటైర్డ్ ఉద్యోగి పీవి రమణమూర్తి దంపతులను, వృద్ధులలో పెద్దలు వనమాడి మహాలక్ష్మి, కె సూర్య నారాయణలను జాయింట్ కలెక్టర్ మీనా సన్మానించారు.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను ప్రభుత్వం ఆదుకుంటుంది : మంత్రి దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : తూర్పు గోదావరి జిల్లా విజ్జేశ్వరంలో సామాజిక భద్రత- ప్రభుత్వ బాధ్యత అని బ్రెయిన్ ఆపరేషన్ జరిగిన విజ్జేశ్వరానికి చెందిన చదల్లా సత్యనారాయణకు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల కోటాలో రూ15 వేలు పెన్షన్ మంత్రి కందుల దుర్గేష్ అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను ప్రభుత్వం ఆదుకుంటుందని బాధిత లబ్ధిదారునికి మనోధైర్యం కల్పించి, త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. అనారోగ్యంతో సతమతమవుతున్న తమలాంటి వారిని ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వానికి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

కారణజన్ముడు బాలయోగి

జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యేల నివాళి

విశాలాంధ్ర - అమలాపురం : కోనసీమ అభివృద్ధి ప్రదాత దివంగత లోకసభపతి బాలయోగి కారణ జన్ముడని ఎమ్మెల్యేలు గిడ్డిసత్యనారాయణ, బండారు సత్యానందరావులు కొనియాడారు. మంగళవారం స్వర్గీయ బాలయోగి జయంతి సందర్భముగా వారు బాలయోగి కుమారుడు అమలాపురం ఎంపి గంటి హరీష్‌మాధుర్‌తో కలసి బాలయోగి ఘాట్‌నూ సందర్శించి ఘనంగా నివాళుర్పించారు. అనంతరం వారు విలేఖరులతో మాట్లాడారు ఆయన ఇప్పటి వరకూ జీవించి వుంటే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందెదన్నారు. ఆయన కోటిపల్లి, నరసాపురం రైలు, 216 నేషనల్ హైవే, గోదావరి నదులపై నాలుగు వంతెనలు నిర్మాణం నాఫడ్ కేంద్రాలు వంటి ఎన్నో ప్రాజెక్టులు సాధించి అభివృద్ధిచేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చి బాబు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదేశ్వరీ, చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వర రావు, చెల్లి అశోక్, దాట్ల పృథ్వీ, వర్మ, నల్లా విష్ణు మూర్తి, జిల్లా బిజెపి అధ్య క్షులు యాళ్ల దొరబాబు, మోకా వెంకట సుబ్బారావు, పాలూరి సత్యానందం, వాసంశెట్టి జగదీష్, పేచెట్టి చంద్రమౌళి, పెచ్చెట్టి విజయ లక్ష్మి, నల్లా స్వామి. పోతుకుర్రు సతీబాబు, వల వల శివరావు, బొర్రా వెంకటేశ్వరరావు, పురుషోత్తం, ఆయితాబత్తుల మధు, మెల్లం సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

హామీలకు అనుగుణంగా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - అనపర్తి : వలంటీర్ వ్యవస్థ లేకుండానే గత ప్రభుత్వానికి భిన్నంగా ఇచ్చిన హామీలకు అనుగుణంగా పింఛన్లు పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం బలభద్రపురం,జి దొంతమూరులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లైన్‌మెన్‌ను సస్పెండ్ చేశారు - ఏఈనీ వదిలేశారు

విశాలాంధ్ర - అమలాపురం : ముమ్మిడివరం మండలం అన్నంపల్లి టోల్ ప్లాజా సమీపంలో విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు రేగి మరణించిన హెల్పర్ మోర్త సాయిరాం మరణానికి కారకుడైన లైన్ మెన్ మాగాపు శ్రీనునీ సస్పెండ్ చేసినట్లు అమలాపురం ట్రాన్స్ కో ఇఇ మోకా రవికుమార్ తెలిపారు. సాయిరాం మరణానికి దారితీసిన కారణాలపై విశాలాంధ్రలో ప్రచురితమైన వరస వార్త కథనాలపై విచారణ జరిపి లైన్ మెన్ మాగాపు శ్రీను నిర్లక్ష్యాన్ని గుర్తించి వెంటనే అతనిని సస్పెండ్ చేసినట్లు ఈఈ రవికుమార్ విశాలాంధ్రకు తెలిపారు. మరో కారకుడైన ఏఈనీ ఎందుకు సస్పెండ్ చేయలేదన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఏఈ నిర్లక్ష్యం వుందని అయితే ఏఈనీ సస్పెండ్ చేసే అధికారం తనకు లేదన్నారు. సాయిరాం స్తంభంపై కాలిపోయి కిందపడిన ఘటనలో అక్కడే వున్న లైన్‌మెన్‌నీ సస్పెండ్ చేసి, ఏఈనీ వదిలేయటంలో ఆంతర్యం ఏమిటో తెలియటం లేదు. దీనిపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఈ ఘటనలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా నీళ్ళు నములుతుండటం పట్ల విమర్శలు హోరెత్తుతున్నాయి.

న్యాయ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రత్తిపాడు జాతీయ రహదారి పాదాలమ్మ తల్లి గుడి వద్ద ఉన్న శారద వయోవృద్ధ ఆశ్రమంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదులు బుగత శివ, బొంగులూరి మధు బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు చట్టపరంగా అనేక హక్కులు, సీనియర్ సిటిజన్స్ చట్టం ఉన్నాయని, పిల్లలు వృద్ధాప్యంలో చూడకపోతే మనోవర్తికి కోర్టును ,రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌ను కానీ ఆశ్రయించవచ్చని, ఆస్తులు రాయించుకొని చూడకపోయినా వాటి రద్దుకై చట్టాన్ని ఆశ్రయించవచ్చని న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ టైపిస్ట్, అసిస్టెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఉక్కు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

-ఏపీ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల

విశాలాంధ్ర - పెద్దాపురం : విశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఏపీ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు హెచ్చరించారు. మండలంలోని పులిమేరులో మంగళవారం రైతు కూలీలతో కలిపి ధర్నా నిర్వహించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ తొలగించిన కాంట్రాక్ట్ లేబర్ను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీక రణ చేయబోమని ప్రకటనలు చేస్తూనే మరోక పక్క విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాత్రికి రాత్రే సుమారు 4290 మంది కార్మికులను తొలగించడం దుర్మార్గమని అన్నారు. తక్షణమే కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం నాయకులు ముసిలిబాబు, పి అన్నవరం, నారాయణరావు, భూషణం, తమ్మిబాబు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర – కాకినాడ : స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరి భాగస్వామ్యంతో బుధవారం జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కోరారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన కలలుగన్న పరిశుభ్రత, ఆరోగ్యం వెల్లివిరిసే భారతావని సాధనకు ప్రతి ఒక్కరూ కృత నిశ్చయం చేపట్టి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో చైతన్యంతో పాల్గొవాలని ఆయన కోరారు. బుధవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలో పరిశుభ్రతా కార్యక్రమాలను చేపట్టాలని, అలాగే పరిశుభ్రత సాధనలో సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలకు కృతజ్ఞతాపూర్వక సత్కారాలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే పరిసరాల పరిశుభ్రతలో మెరుగైన ఫలితాలను సాధించిన పట్టన, పంచాయితీ వార్డులకు ర్యాంకింగ్ ఇచ్చి ఉత్తమ వార్డు ప్రజలకు అభినందనలు తెలియజేయాలన్నారు. ఈ లక్ష్యాలను అర్జించి, డ్రోన్ ద్వారా పర్యవేక్షించాలని, ప్రతి ఆవాసం చెత్తకుప్పలు లేని ఆవాసంగా తీర్చిదిద్దాలన్నారు. అన్ని పట్టణాలు, గ్రామాల్లో ఇంటింటి నుండి నూరు శాతం సెగ్రిగేట్ చేసిన వ్యర్థాల సేకరణ అమలులోకి తేవాలని ఆదేశించారు. వచ్చే మార్చి 31వ తేదీ నాటికి అన్ని సంపద కేంద్రలను వినియోగంలోకి తేవాలన్నారు. స్వచ్ఛ భారత్ ఆశయ సాధనలో కాకినాడ జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర – తాడేపల్లిగూడెం : పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని పలువురు కోరారు. స్థానిక సిపాయిపేట లో భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో పోస్టాఫీసు ఇన్సూరెన్స్ పథకం గురించి ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అతి తక్కువ ప్రీమియంతో అధిక మొత్తంలో ప్రమాద పరిహారం, కేంద్రం ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ద్వారా అందిస్తున్న పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్ పథకమును నమోదు చేయించుకోవాలని కోరారు.

ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ భీమవరం శాఖ మేనేజరు బి.కళ్యాణ్ మాట్లాడుతూ, పోస్ట్ ఆఫీస్ ద్వారా అందిస్తున్న బీమా, భీమా ద్వారా కల్పిస్తున్న పలురకాల ఆరోగ్య సేవలు, వంటి పలు రకాల సేవలపై కార్మికులకు అవగాహన కల్పించారు.తాడేపల్లిగూడెం బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ పోస్టల్ ఇన్సూరెన్స్ సేవలు స్థానికంగా పోస్ట్ మెన్ ద్వారా ఇంటి వద్ద కూడా నమోదు చేస్తామన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ పోస్టల్ ఇన్సూరెన్స్ నిత్య ప్రమాదకర పరిస్థితుల్లో పని చేసే కార్మికులకు ఒక వరం లాంటిదని ప్రతి ఒక్క పెద్ద మేస్త్రి బాధ్యత తీసుకుని తమ వద్ద పనిచేసే వారికి ఈ ప్రమాద పరిహార బీమాను చేయించి వారి కుటుంబ సభ్యులకు భద్రత భరోసా కల్పించాలన్నారు. ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు ఓ వి రాజు, మండలపర్తి హరీష్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పోస్టల్ బీమా పథకము సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన, సెంట్రింగ్ మేస్త్రి, పుచ్చల ధనరాజు కుటుంబ సభ్యులకు పోస్టల్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ సొమ్ము 10 లక్షల రూపాయల చెక్కును, భవన నిర్మాణ కార్మిక సంఘం పెద్దలు, ముఖ్య అతిథిగా విచ్చేసిన, తాడేపల్లిగూడెం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కృష్ణ అందజేశారు. తాడేపల్లిగూడెం పోస్టల్ డివిజన్ సూపరిండెంట్ కె. కృష్ణ, భీమవరం మేనేజర్ బి కళ్యాణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణలను సత్కరించారు.ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి అత్తిలి బాబి, మాజీ అధ్యక్షులు పాలూరు లక్ష్మణ్‌రావు, పడాల శ్రీనివాస్, కోశాధికారి కోడే సాయి బాలాజీ ప్రసంగించారు. సమావేశంలో గౌరవ అధ్యక్షులు బోడపాటి నాగేశ్వరరావు, అంకం భాస్కరరావు, రైతు శ్రీనివాస్, మెండో జేమ్స్, రెడ్డి శ్రీనివాస్, చల్లా శ్రీను, పాలూరి రాంబాబు, పంతం రామకృష్ణ, కామిరెడ్డి సత్యనారాయణ, పిల్లగోళ్ళ కృష్ణ, మద్దూరు సూరిబాబు, అల్లిమెల్లి నాగభూషణం, పడమటి దొరయ్య, చలపతి రాజు, సత్యం శెట్టి సతీష్, మధు శ్రీను, రామిశెట్టి శ్రీను, బాయిశెట్టి మాధవ్, జేనుల గోవిందు, దాగిన ప్రసాద్, ఆకుల రాజకుమార్, పర్ల సతీష్, శెట్టి సింహాచలం, గంధం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సవరణ, ఓటర్ల జాబితా తయారీలో పటిష్ట పరిశీలన ఉండాలి : ఈసీ సీఈవో

విశాలాంధ్ర ప్రతినిధి – ఏలూరు: సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీకి అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన పక్కాగా ఉండాలని ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈఓ వివేక్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర రాజధాని నుంచి మంగళవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావే శం నిర్వహించారు. కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి నిర్దేశించిన గడువులోగా కార్యక్రమాలన్నింటిని పూర్తి చేయాలన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లా డుతూ ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ ఏలూరు జిల్లాలో 98.68శాతం పూర్తయ్యిందని, ఓటర్ల జాబితాలో సవరణలకోసం 82,851 దరఖాస్తులు అందాయన్నారు. వాటిలో 2453 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటిని రెండు రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలు, తహశీల్దార్లతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రి యకు సంబంధించి వున్న క్లైయింలను ఈనెల 3వ తేదీలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పుష్పమణి, ఇఆర్ఓలు,సుబ్బారావు,౼ భాస్కర్, ముక్కంటి పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన బుల్లిరాజు

విశాలాంధ్ర – ప్రత్తిపాడు : టీటీడీ తిరుపతి దేవస్థానం పాలకమండలిలో పదవి కేటాయించాలంటూ కిర్లంపూడి ఏఎంసి మాజీ ఛైర్మన్ యల్లపు బుల్లిరాజు అమరావతి టిడిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుల్లిరాజు మాట్లాడుతూ కిర్లంపూడిలో తమ పూర్వీకులు33 ఎకరాలు పొలాన్ని పేదలకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలియజేశారు.

యానాం బీచ్‌లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర – యానాం : భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల , క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర, నేషనల్ సర్వీస్ స్కీమ్ (చీరూ) సంయుక్తంగా యనం రాజీవ్ గాంధీ బీచ్‌రోడ్డులో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రాంతీయ పరిపాలనా అధికరి మునిసామి పాల్గొన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు, విద్యార్థులు, ప్రతిజ్ఞ చేసి బీచ్ రోడ్డును శుభ్రం చేశారు. అనంతరం "మై భరత్" పుస్తకాలు, పెన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, డాక్టర్ ఎస్ఆర్‌కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఐతీ వరుగు భాస్కర్ రెడ్డి, జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, చీరూ రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు చల్ల నరేష్, శ్రీనివాస్, శశికాంత్ వర్మ, కృష్ణంరాజు, గణేష్ , ఆనంద్ పాల్గొన్నారు.

సమర్థవంతమైన పరిపాలనకు పెన్షన్ల పంపిణీ ప్రత్యక్ష ఉదాహరణ: మంత్రి దుర్గేష్

విశాలాంధ్ర – నిడదవోలు : సమర్థవంతమైన పరిపాలన దక్షత గల నాయకుడు ఉంటే సంక్షేమ పథకాలు అమలు తీరుకు పెన్షన్ల పంపిణీయే ప్రత్యక్ష ఉదాహరణ అని పర్యటకశాఖమంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం విజ్జేశ్వరంలో ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,39,021 మందికి రూ.101.95 కోట్లు ఇంటి వద్దనే పంపిణికి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

నేర చరిత్ర ఉన్న వ్యక్తులపై పటిష్ట నిఘా

విశాలాంధ్ర ప్రతినిధి– ఏలూరు : నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై పటిష్టంగా నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరు టూ టౌన్ సిఐ వైవి. రమణ చెప్పారు. రెండు రోజుల క్రితం పోలీస్ స్టేషన్ పరిధిలోని అరుంధతి పేటలో పాతకక్షల నేపథ్యంలో గంగానమ్మ సంబరాల్లో చెలరేగిన వివాదంలో స్థానికుడైన గంగాధర్ అనే వ్యక్తిపై ఎంఆర్సి కాలనీకి చెందిన పలువురు వ్యక్తులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు, బాధితుడిని విజయవాడ తరలించి చికిత్స అందిస్తు న్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ "విశాలాంధ్ర ప్రతినిధి"తో మాట్లాడుతూ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రతివారం రౌడీ షీటర్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహి స్తున్నామని, గంగాధర్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో దర్యాప్తు వేగంగా కొనసాగుతుందని చెప్పారు.

ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో స్వచ్ఛతాహి పక్షోత్సవాలు

విశాలాంధ్ర – కొవ్వూరు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వైవివిఎన్ కుమార్ అన్నారు. మంగళ వారం కొవ్వూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు బస్ స్టేషన్‌లో స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాలలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ కుమార్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే చక్కటి ఆరోగ్యాన్ని పొందగలమని, మనిషి యొక్క స్వభావం స్వచ్ఛంగా ఉండాలని గేట్ మీటింగ్‌ల ద్వారా కార్మికులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్టీసీ గ్యారేజ్ సూపర్వైజర్ సునయన, ఎస్.కె మౌలాలి గ్యారేజ్ సిబ్బంది ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం

విశాలాంధ్ర – కొవ్వూరు : వృద్ధుల అనుభవాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కొవ్వూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మద్దిపాటి వివి సత్యనారాయణ అన్నారు. ప్రపంచ వృద్ధుల దినోత్స వం కొవ్వూరు ఆర్యవైశ్య కళ్యాణమండపంలో క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ అధ్య క్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన వృద్ధులను కొవ్వూరు లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఇస్రోస్ శాస్త్రవేత్త రెడ్డి తాతయ్య బాబు,యూనియన్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పులప సత్యనారాయణ, సాయి సేవాదళ్ సభ్యులు కారంచేటి హనుమంతరావు,పి ఎం ఎం మున్సిపల్ హై స్కూల్ పిఈటి ఎస్ లక్ష్మీపతి రాజు, కోడూరి లక్ష్మీ ప్రసాద్ లను పూలదండలతో దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు .పెద్దలను గౌరవించడం సాంప్రదాయంగా మారాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు లయన్స్ క్లబ్ కోశా ధికారి శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ సభ్యులుపాలింపాటి చినబాబు చౌదరి, ఉప్పు లూరి రామకృష్ణ, యనమదుల సుబ్రహ్మణ్యం, వెంకటరత్నం, మన్యం వీరభద్ర రావు, మట్టే ప్రసాద్, కంటమణి రామ కిషోర్, ఎండి హుస్సేన్, పెనుమాక జయ రాజు, బూరుగుపల్లి వెంకటేశ్వర రావు, ముల్లపూడి కాశీ, కలగర వెంకట్రావు పాల్గొన్నారు.